ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే రచయిత, ప్రఖ్యాత కవి, అందెశ్రీ ఈ ఉదయం కన్నుమూసారు. అందెశ్రీ భౌతిక కాయానికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు రేపు నిర్వహిస్తారు.

2. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై కోర్టు ఆదేశాలు పాటించనందుకు తెలంగాణ స్పీకర్ పై దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈనెల 17న విచారణ చేపట్టనుంది.

3. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆధుని కీకరణ పనులు వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తవుతాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

4. రేపు జరగనున్న హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నిక కోసం ఈవిఎంలు, వీవీప్యాట్ యంత్రాల తరలింపు ప్రక్రియన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

**DIED:**

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే గీతాన్ని రచించి ప్రసిద్ధి చెందిన ప్రముఖ కవి , గేయ రచయిత అందెశ్రీ ఈ ఉదయం కన్నుమూశారు. ఆయన వయస్సు 64 సంవత్సరాలు . ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. హైదరాబాద్‌లోని లాలాపేటలోని స్వగృహంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయిన అందెశ్రీని కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. 1961 జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని

మద్దూరు మండలం , రేబర్తి గ్రామంలో జన్మించారు. అందెశ్రీ అసలు పేరు అందె యెల్లన్న. చదువు లేకపోయినా ఆయన, కవి , సాంస్కృతిక స్వరంగా విస్తృతంగా గౌరవించే స్థాయికి ఎదిగారు.

బైట్ ... జయ జయహే తెలంగాణ గీతం

ఆయన మొదట్లో నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు . తరువాత తన ప్రసిద్ధ పాట ''మాయమై పోతునడమ్మ మనిషన్నవాడు '' గేయం తో గుర్తింపు పొందారు . తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారు. తన పాటలు, పద్యాల ద్వారా ప్రజలను ప్రభావితం చేశారు. 2006లో గంగా చిత్రానికి నంది అవార్డు, 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహిత్య పురస్కారం , రావూరి భరద్వాజ సాహిత్య అవార్డుతో సహా అనేక అవార్డులను గెలుచుకున్నారు. అందెశ్రీ అంత్యక్రియలు ప్రభుత్వ అధికారిక లాంఛనలతో రేపు నిర్వహిస్తారు. అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" గేయం రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య ప్రపంచానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూడా అందెశ్రీ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బిజెపి అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ... "అందెశ్రీ కవి మాత్రమే కాద ని, ప్రజల గొంతుకని ఒక సందేశంలో రాంచందర్ రావు పేర్కొన్నారు.

**ANI**

**PM-ANDE SRI:**

తెలంగాణ కవి , గేయ రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం దేశ సాంస్కృతిక , మేధో ప్రపంచంలో తీవ్ర శూన్యతను మిగిల్చిందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రధానమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**NSD**

**DISQUALITY:**

10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా దాఖలైన అనర్హత పిటిషన్లను పరిష్కరించడానికి తామిచ్చిన ఉత్తర్వును పాటించనందుకు తెలంగాణ స్పీకర్ పై దాఖలైన కోర్ట్ ధిక్కార పిటిషన్ పై ఈనెల 17వ తేదిన సుప్రీంకోర్టు విచారణ చేపడుతుంది. ఈ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. కాగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని అత్యున్నత ధర్మాసనం జులై 31న ఇచ్చిన ఉత్తర్వులో 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశంపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. కాగా, ఈరోజు ఒక న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ లో స్పీకర్ మూడు నెలల గడువులోపు చర్య తీసుకోలేదని ఆరోపించారు. జులై 31న కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్ల తరపు న్యాయవాది పేర్కొన్నారు.

**DESK**

**KISHAN:**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆధుని కీకరణ పనులు వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తవుతాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈరోజు విశ్వాసం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో కొమరవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి ప్రారంభిస్తామని, అలాగే రైల్వే తయారీ యూనిట్ కూడా వచ్చే ఏడాది నాటికి ఉత్పత్తిని ప్రారంభిస్తుందని తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ల కార్యక్రమం కింద సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చేపట్టిన ఆధుని కీకరణ పనులను పరిశీలించిన తర్వాత మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడుతూ...

బైట్- కిషన్ రెడ్డి

**MSL**

**AZHARUDDIN:**

హైదరాబాద్ సచివాలయంలో ఈరోజు రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ , పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ మంత్రిగా మహ్మద్ అజ హరుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు . ప్రజలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. తాను అధికారులను కలుసుకుని, తక్షణం శ్రద్ధ వహించవలసిన అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. మైనారిటీలందరి సంక్షేమం , శ్రేయస్సుపై తన దృష్టి ఉంటుందని అన్నారు. ప్రఖ్యాత కవి , గేయ రచయిత అం దేశ్రీ మరణం పట్ల అజ హరుద్దీన్ విచారం వ్యక్తం చేస్తూ... అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు.

**ANI**

**SC-NHAI:**

రాజస్థాన్‌లోని ఫలోడిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యాత్రికులతో వెళ్తున్న టెంపో ఒక ట్రక్కును ఢీకొట్టి 15 మంది మృతి చెందిన ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ విషయాన్ని ఈరోజు విచారిస్తున్న కోర్టు , అధికారులు మౌలిక సౌకర్యాల ప్రాంతాలుగా ప్రకటించని ప్రాంతాల్లో జాతీయ రహదారుల వెంట ధాబాలు ఎలా ఉన్నాయో వివరిస్తూ నివేదిక సమర్పించాలని భారత జాతీయ రహదారి ప్రాధికార సంస్థను ఆదేశించింది. టోల్ వసూలు చేస్తున్నప్పటికీ ఘోరంగా ఉన్న రహదారుల దుస్థితిపై నివేదిక సమర్పించాలని న్యాయమూర్తులు జెకె మహేశ్వరి , విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం NHAIని ఆదేశించింది.

**ANI**

**SURRENDER:**

ఛత్తీస్‌గఢ్ లో నిషేధిత సిపిఐ మావోయిస్ట్ గ్రూపుకు చెందిన ఒక మహిళా సభ్యురాలు ఈరోజు తెలంగాణలో పోలీసులకు లొంగిపో యారు. 30 ఏళ్ల మహిళా మావోయిస్టు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షబరీష్ ఎదుట లొంగిపోయి నట్లు ఒక పత్రికా ప్రకటలో తెలిపారు . తెలంగాణ ప్రభుత్వం మావోయిస్టులకు అమలు చేస్తున్న పునరావాస చర్యల గురించి,

ఆదివాసీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకుని లొంగిపోవాలని ఆమె నిర్ణయించుకున్నట్లు, ఈ సంవత్సరం ఇప్పటివరకు , వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 85 మంది మావోయిస్టులు ములుగు జిల్లా పోలీసులకు లొంగిపోయారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**PTC, MLG**

**అగ్నివీర్ .. బైట్**

హన్మకొండ జిల్లాలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ కొనసాగుతోంది. ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగే ర్యాలీలో అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వరంగల్ జిల్లా , ఖానాపురంకు చెందిన సిద్దు అనే అభ్యర్థి 20వ తేదీన రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతుందని, దాని కోసం ప్రిపేర్ అవుతున్నామని తెలిపారు.

**సౌండ్ బైట్: సిద్దు (అభ్యర్థి)**

పిటిసి, వరంగల్

**BY-POLL:**

రేపు జరిగే జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం హైదరాబాద్, యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల నుండి EVMలు, VVPAT యంత్రాలు తరలించడం, పోలింగ్ సిబ్బందిని మోహరించడం తదితర ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి . రేపు జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు , ఇతర పోలింగ్ అధికారులతో సహా మొత్తం 2,060 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. జిల్లా ఎన్నికల అధికారి RV కర్ణన్ EVMలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేశారు. 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న దృష్ట్యా మొత్తం 2,394 బ్యాలెట్ యూనిట్లు , 561 కంట్రోలింగ్ యూనిట్లు , 395 VVPATSలను సిద్ధంగా ఉంచారు.

DESK

**BRS-COMPLAINT:**

మరోవైపు, మాజీ మంత్రి,   **BRS** సీనియర్ ఎమ్మెల్యే హరీష్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈరోజు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని కలుసుకుని ఒక పిర్యాధును సమర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ యధేచ్ఛగా ఎన్నికల నియమాలను ఉల్లంఘింస్తోందని ఆ పిర్యాధులో పేర్కొన్నారు.

PN

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 10th NOV, 2025**
**SDP:HR** **(Released at 16:08)** **PAGE NO: 01**

**AZHARUDDIN:** The newly inducted Minister Mohammed Azharuddin today took charge as Minister for Public Enterprises & Minority Welfare at Secretariat in Hyderabad. Mohammed Azharuddin said he will immediately to address key issues concerning the people. He will be meeting officials and identify priority matters that need urgent attention, adding that his focus will be on the welfare and betterment of all minorities. Azharuddin expressed grief over the death of renowned poet and lyricist Ande Sri, calling it a great loss for the State. ANI 7

**DIED:** Renowned poet and lyricist Andesri, known for composing the Telangana State anthem Jaya Jayahe Telangana, passed away this morning. He was 64 and is survived by three daughters and a son. According to family members, Andesri collapsed suddenly at home in Lalapet in Hyderabad and was rushed to Gandhi Hospital, where he died while undergoing treatment. Born on July 18, 1961, in Rebarthi village of Maddur mandal in the erstwhile Warangal district, Andesri’s real name was Ande Ellanna. Despite having no formal education, he emerged as a widely respected poet and cultural voice. He initially worked as a construction labourer and later gained recognition with his popular song Mayamai Pothunadamma Manishannavadu. Andesri played a key role during the Telangana statehood movement, inspiring people through his songs and recitations.. He won many awards including the Nandi Award in 2006 for the film Ganga, the Academy of Universal Global Peace Doctorate in 2014, the Dasarathi Sahitya Puraskar and the Ravuri Bharadwaja Literary Award in 2015 among other honors. Andesri’s final rites will be conducted with full State honours. Chief Minister Revanth Reddy expressed deep shock over sudden demise of the renowned poet and lyricist, Ande Sri today.He stated that the passing of Ande Sri, who penned the Telangana state

song "Jaya Jayahe Telangana," is an irreparable loss to the literary world of Telangana. Former Chief Minister and BRS party president, Kalvakuntla Chandrashekhar Rao also expressed deep shock over the sudden death of Ande Sri. BJP President N. Ramchander Rao expressed deep sorrow over the demise of renowned poet. In his message, Ramchander Rao said, "Ande Sri garu was not just a poet but a people's voice. ANI 23



**COLD WAVE:** The lowest minimum temperature of 12.2 degrees Celsius was recorded at Patancheru of Sangareddy district and Adilabad district on the yesterday night. The Meteorological Centre said in its daily weather report today, that minimum temperatures are likely to remain below normal by 3 to 4 degrees Celsius at isolated places across Telangana over the next two to three days. Dry weather prevailed over Telangana during last 24 hours, the report noted. PN 6

**SC-NHAI:** The Supreme Court took suo moto cognisance of a road accident in Rajasthan’s Phalodi, where a tempo carrying pilgrims struck a stationary truck killing 15 people. While hearing the matter today, the Court directed the National Highway Authority of India to submit a report explaining how Dhabas along the national highways are situated in areas which are not notified as facility areas by the authorities. A bench of Justices JK Maheshwari and Vijay Bishnoi also asked the NHAI to submit a report on the bad conditions of the highways despite tolls being collected. The Supreme Court is also cognizant of the recent bus accident that took place on the Hyderabad-Bijapur highway, killing 19 people. Both accidents, which occurred within a period of two weeks on separate routes, have resulted in 33 deaths, the Court noted. The apex court directed NHAI to submit its reports on the condition of roads on highways causing tragic accidents. (ANI) 12

**DISQUALIFY:** The Supreme Court will on November 17 hear a petition seeking contempt proceedings against Telangana Speaker for allegedly not complying with its direction to decide disqualification pleas against 10 BRS MLAs who defected to the ruling Congress. On July 31, a top court Bench headed by Chief Justice B. R. Gavai directed Assembly Speaker to decide in three months the matter of disqualification of 10 Bharat Rashtra Samithi MLAs. Today a lawyer mentioned the contempt petition for urgent hearing, saying the speaker had not acted within the three-month deadline. The counsel representing petitioners also submitted that no proceedings had been conducted since court’s July 31 order. DESK 9

**PM - ANDE SRI:** Prime Minister Narendra Modi has expressed grief over the demise of Telangana poet and lyricist Ande Sri. In a social media post, the Prime Minister said, the passing of Ande Sri leaves a deep void in the country’s

cultural and intellectual landscape. The Prime Minister conveyed his condolences to the bereaved family members and admirers of Ande Sri. NSD 5



**BRS-COMPLAINT:** A BRS delegation led by former Minister and senior MLA T Harish Rao met Telangana Chief Electoral Officer (CEO) Sudharshan Reddy today and submitted a complaint pointing out that ruling Congress was brazenly violating election norms to influence the Jubilee Hills bypoll. They reiterated their demand for urgent deployment of the Central Armed Police Force (CAPF) to ensure fair and free elections. Speaking to reporters after submitting a representation to CEO at BRK Bhavan in Hyderabad, Harish Rao said Congress party was distributing over one lakh sarees, mixer grinders, liquor and cash among others across constituency to induce voters. He charged several officials deployed on election duty, were misusing their power and acting as the Congress agents. The BRS urged Election Commission to deploy central forces in sensitive polling booths, appoint women police, ASHA and Anganwadi workers, and ensure strict voter identity verification to prevent fake voting. PN 13

**BY-POLL:** Arrangements including polling personnel deployment and shifting of EVMs and VVPAT machines from strong rooms set up in Kotla Vijaya Bhaskara Reddy at Yousfguda in Hyderabad are in full swing for Jubilee hills By poll. A total of 2,060 polling personnel, including Presiding Officers (POs), Assistant Presiding Officers (APOs), and other Polling Officers (OPOs), were deputed for the Jubilee Hills by-poll. The district election officer R V Karnan, made elaborate arrangements regarding EVMs. A total of 2,394 ballot units, 561 controlling units, and 595 VVPATs were kept ready, keeping in view that 58 candidates are in the fray. Webcasting live streaming was also arranged in all 407 polling stations and will be operational from 7 am onwards to 6 pm, till the end of the polling. District Election Officer R V Karnan and Joint CP Tafseer Iqbal today visited Stadium and supervised the process of poll arrangements. DESK 12

**SURRENDER:** A woman member of the banned CPI (Maoist) group from Chhattisgarh surrendered to the police in Telangana today. The 30-year-old Maoist surrendered to Mulugu District Superintendent of Police Shabarish P, a press release said. The woman decided to give up arms after learning about the welfare and development schemes being implemented for tribal communities, as well as the rehabilitation measures for surrendered Maoists introduced by the Telangana government, it added. So far this year, a total of 85 Maoists belonging to different cadres have surrendered to the Mulugu district police, it added. PTC/MLG 8

**KISHAN:** Union Coal Mines Minister Kishan Reddy today exuded confidence that the modernisation works at Secunderabad railway station will be completed and commissioned by end of next year. He also said the Komaravelly Mallanna Railway station will be inaugurated by Sankranthi next year and added Railway Manufacturing Unit will start production by next year. Addressing the media after inspecting modernization works taken up at Secunderabad railway station, the Union minister said about 50 per cent works have already completed. He said Metro and Bus stations are being connected on both East and West side while the two sides of Secunderabad railway station are being integrated. He said all the modern passenger facilities like escalators, walkthroughs and eating facilities are also being provided at the station. (Soundbyte- Kishan Reddy) The modernisation of the Station has been taken up at a cost of over 715 crore rupees. MSL

**HEADLINES**

1. Renowned poet and lyricist Andesri, known for composing the Telangana State anthem Jaya Jayahe Telangana, passed away this morning. Ande sri final rites to be conducted with full State honors.
2. The Supreme Court to hear a petition on contempt proceedings on November 17th against Telangana Speaker for allegedly not complying with its direction to decide disqualification pleas against 10 BRS MLAs.
3. Arrangements including polling personnel deployment and shifting of EVMs and VVPAT machines are in full swing for Jubilee hills By poll tomorrow.
4. Union Minister Kishan Reddy saiys Komaravelly Mallanna Railway station to be inaugurated by Sankranthi next year while Railway Manufacturing Unit will start production by next year.

**ORDER**

DIED – PM ANDE SRI – DISQUALIFY – SC NHAI

**BREAK**

SURRENDER – BY POLL – BRS COMPLAINT – AZHARUDDIN – COLD WAVE – VBYLD QUIZ – OTHER ITEMS IF ANY……